నిర్లక్ష్యంగా అని కాయలు కోరుకుతూ వెళ్ళబోయారు విద్యార్థులు. వాళ్ళకి "కాసిని"లా కన్పించిన కాయలు రామయ్యకి ఒక్కొక్క కాయ ఓ రూపా యిలా కనిపిస్తూంది. ఒకటా రెండా డెబ్భైకాయలు! ప్రాణప్రదంగా కాచుకున్న తోట.

వాళ్ళ నిర్లక్ష్యం, వాళ్ళ మాటలు అన్నీ చూసేసరికి తిక్కరేగింది రామయ్యకి.

"ఇన్ని కాయలు ఊరికే ఎవరిస్తారయ్యా కాయలు కావలిస్తే డబ్బిచ్చి అట్టికెల్లండి. అంతే!" నిక్కచ్చిగా అన్నాడు తాత.

"డబ్బీయాలా. ఎంతేమిటి?" హేళనగా అడిగారు కొందరు.

"రామయ్య మనసులో లెక్క కట్టుకున్నాడు" అరవై డెభ్భై కాయలు కోసినారు. బజార్లో అమ్ముకుంటే ఇరవై రూపాయ లొస్తాయి.... పోనీ పదిహేను రూపాయలిచ్చి పట్టుకెళ్ళండి...."

"అబ్బో చాలా ఆశే!.... వస్తాం.... రేపొచ్చి ఇస్తాంలే." నవ్వారు కొందరు.

"ఇదిగో బాబులూ, ఇందాకటినించి సూత్తండాను .... ఏటా ఎక సక్కాలు. నానసలే మంచోడిని కాను.... కాయ లక్కడపెట్టి డబ్బిచ్చి పట్టిగెళ్ళండి...." అంటూ వాళ్ళ చేతుల్లో కాయలు గుంజుకోడం మొదలు పెట్టాడు

స్టూడెంట్లకి కోపం వచ్చింది. "ఏయ్ తాతా .... ఎవరనుకుంటు న్నావు. మా చేతిలో కాయలు లాగుకోడానికి నీ కెన్ని గుండెలు?.... మాతో అనవసరంగా తగలకు జాగ్రత్త...." మొహాలు ఎర్రబరుచు కుంటూ అన్నారు కొందరు.

"మీరు ఓరయితే నాకేటి, నా కాయలు కోశారు కావలిస్తే డబ్బిచ్చి అట్టికెల్లండి కాదంటే కాయ లొగ్గేయండి" మొండిగా అన్నాడు రామయ్య కర్ర వాళ్ళకి అడ్డుపెట్టి నిల్చుని.

కర్ర అడ్డుపెట్టి నిల్చున్న రామయ్యని చూడగానే అందరికీ కోపం

